RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 442 బుధవారం 21 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## వైద్యులు రోగులకు చికిత్స చేస్తారు

## మేం ఉగ్రవాదానికి చేస్తున్నాం



**సాయుధ దళాలు నైపుణ్యం కలిగిన సర్జన్లలా వ్యవహరిస్తారు**

**భారత దళాలు, వైద్యుల సేవ దేశానికి కీలకం**

**రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ దళాలు నైపుణ్యం కలిగిన సర్జన్లలా కచ్చితత్వంతో పనిచేశాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. సరిహద్దు వెంబడి ఉగ్రవాద మూలాలను కచ్చితత్వం, క్రమశిక్షణతో లక్ష్యంగా చేసుకున్నాయని చెప్పారు. ఈ మేరకు లఖ్‌నవూలోని కేఎన్ మెమోరియల్ హాస్పిటల్ 25వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.

2




పర్యాటకాన్ని ఆదాయ వనరులుగా మార్చుకునేందుకు ట్యాంక్‌బండ్ చుట్టూ హెచ్‌ఎండీఏ పలు వాణిజ్య కూడళ్లను నిర్వహిస్తోంది. చాలా కాలంగా వాటిని లీజు, అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని పొందుతోంది. అయితే కొంతమంది లీజుకు, అద్దెకు తీసుకొని తర్వాత చెల్లింపులు చేయకుండా ఎగవేతలకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే అధికారులు కొన్ని లీజులను రద్దు చేశారు.

**పర్యాటకాన్ని ఆదాయంగా మార్చుకోవడంపై హెచ్ఎండీఏ దృష్టి**

**వాణిజ్య ప్రాంతాలు అద్దెకు ఇచ్చేందుకు కసరత్తు**

**టెండర్లు పిలిచేందుకు సమాయత్తమవుతున్న అధికారులు**

**గతంలో పేరుకుపోయిన అద్దెల వసూళ్లపై చర్యలేవి ?**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని హుస్సేన్‌సాగర్ పరిసరాలైన ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు, లుంబినీ పార్కు, ఐమాక్స్ థియేటర్ల వద్ద నిత్యం పర్యాటకుల సందడి కనిపిస్తుంటుంది. శని, ఆదివారాల్లో టూరిస్ట్‌ల సంఖ్య రెట్టింపు స్థాయిలో ఉంటోంది. పర్యాటకాన్ని ఆదాయ వనరులుగా మార్చుకునేందుకు ట్యాంక్‌బండ్ చుట్టూ హెచ్ఎండీఏ పలు వాణిజ్య కూడళ్లను నిర్వహిస్తోంది. చాలా కాలంగా వాటిని లీజు, అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని పొందుతోంది. అయితే కొంతమంది లీజుకు, అద్దెకు తీసుకొని తర్వాత చెల్లింపులు చేయకుండా ఎగవేతలకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే

## పత్తి విత్తనాలు సగం కూడా లేవా..



**నిర్లక్ష్యం వీడి విత్తనాలు అందుబాటులో ఉంచండి**

**రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరావు**

2

## కోరలు చాస్తున్న కరోనా..

**వారం రోజుల్లోనే భారీగా పెరిగిన పాజిటివ్ కేసులు**



నాలుగేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ విజృంభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. సింగపూర్, హాంకాంగ్, చైనా, థాయ్‌లాండ్ వంటి దేశాల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది.

2

## నిత్య పెళ్లికూతరు జంప్..

**25 మందిని పెళ్లి చేసుకుని డబ్బు, నగలతో బురిడి**



తన అందచందాలతో యువకులను ఆకర్షించి.. వారిని పెళ్లి చేసుకుని.. కొన్ని రోజుల డబ్బు, ఆభరణాలతో పరారవుతోంది ఓ నిత్య పెళ్లికూతురు. ఇలా 25 మంది యువకులను కిలేడీ బురిడి కొట్టించింది. వారి నుంచి లక్షల రూపాయల నగదుతో పారిపోయింది. ఎట్టకేలకు మంగళవారం సదరు మహిళను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు.

2

## రష్యా, ఉక్రెయిన్ సీజ్‌ఫైర్‌పై చర్చలు



**శాంతి కోసం రెండు దేశాల మధ్య చర్చలు అవసరం**

**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్**

**శాంతి ఒప్పందంపై చర్చలకు సిద్ధం అన్న పుతిన్**

**చర్చలకు అమెరికా దూరం కావొద్దన్న జెలెన్‌స్కీ**

2

## కేసీఆర్‌పై కక్షతోనే నోటీసులు

**ఆయన సంకల్పానికి కాళేశ్వరమే నిదర్శనం**

**కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్**

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

2



## జూన్ 5న విచారణకు రండి'

**కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు**

**కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు**



హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు గతంలో బీఆర్ఎస్ హయాంలో మంత్రులుగా పనిచేసిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కూ నోటీసులు జారీ చేసింది. 15 రోజుల్లో కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసులలో పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో నీటిపారుదలశాఖ మంత్రిగా హరీశ్‌రావు, ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేశారు. ప్రస్తుతం ఈటల రాజేందర్ బీజేపీ ఎంపీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావు, ఈటల రాజేందర్?కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5వ తేదీన, హరీశ్‌రావు జూన్ 6వ తేదీన, ఈటల రాజేందర్ జూన్ 9వ తేదీన విచారణకు హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై విచారణ

మిగతా 2లో

## చట్టం ముందు అందరూ సమానమే

**తప్పు చేయకపోతే భయమెందుకు**

**నాపై పెట్టిన కేసులను ఎనిమిదేళ్లు ఎదుర్కొన్నాను**

**కేసీఆర్‌కు నోటీసులు.. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు**



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు.

2

## కోరలు చాస్తున్న కరోనా..

నాలుగేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ విజృంభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. సింగపూర్, హాంకాంగ్, చైనా, థాయ్‌లాండ్ వంటి దేశాల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. ఇక భారత్‌లోనూ 257 యాక్టివ్ కేసులు ఉన్నాయి. అయినప్పటికీ దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. కాగా, మహారాష్ట్రలో కరోనా వైరస్ యాక్టివ్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. వారం రోజుల వ్యవధిలోనే పాజిటివ్ కేసుల సంఖ్య 12 నుంచి 56కి పెరిగింది. అంతేకాదు మరణాలు కూడా నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కొవిడ్ నివారణ చర్యలు తీసుకుంటున్నారు. ఇక దేశంలో అత్యధికంగా కేరళలో 95 కొవిడ్ పాజిటివ్ కేసులు ఉన్నాయి.సింగపూర్, హాంకాంగ్‌లలో కొవిడ్ కేసులు పెరుగుతున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) సమీక్షా సమావేశం నిర్వహించింది. మన దేశంలో ప్రస్తుతం 257 కొవిడ్ కేసులు నమోదైనట్లు తెలిపింది. ఇవి స్వల్ప లక్షణాలు గల కేసులని, వ్యాధిగ్రస్థులను దవాఖానలలో చేర్పించి, చికిత్స చేయవలసిన అవసరం లేదని వివరించింది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఎమర్జెన్సీ మెడికల్ రిలీఫ్ డివిజన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్, సెంట్రల్ గవర్నమెంట్ హాస్పిటల్స్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## జూన్ 5న విచారణకు రండి'

జరిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్‌ను నియమించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఈ కమిషన్ ఏర్పాటైంది. ఇప్పటికే ఈ కమిషన్? నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీకంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో పాటు నిర్మాణసంస్థల ప్రతినిధులను సైతం విచారించింది.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల రోజులు మాత్రమే గడువును పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకి కమిషన్ గడువు పూర్తికావొస్తోంది. ఈ నెల 21 లేదా 22వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ తమ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే చర్చ జరుగుతోంది.ఉన్నతాధికారులను విచారించిన సమయంలో చాలా మంది కేసీఆర్ సమక్షంలోనే నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పారు. ఈ నేపథ్యంలో అప్పటి నిర్ణయాలపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను సైతం తెలుసుకోవాలని కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో తాజాగా వీరందరికీ నోటీసులు జారీ చేసి, విచారణకు హాజరుకావాలని కోరారు.

## ఉద్యానశాఖను బలోపేతం చేయాలి

హైదరాబాద్, మే 20: ఉద్యానశాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేయాలని ఉద్యానశాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుడిమళ్ల సందీప్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఉద్యానశాఖ అధికారుల సంఘం కార్యదర్శి రావుల విద్యాసాగర్, సభ్యులు అనిల్‌కుమార్, కీర్తికృష్ణతో కూడిన బృందం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు.

## కేసీఆర్‌పై కక్షతోనే నోటీసులు..

హైదరాబాద్ మే 20 : కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర, రాజకీయ కక్షతోనే కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో గోదావరి జలాల్లో తెలంగాణ వాటా దక్కకపోవడంతో మన రైతాంగం పడ్డ గోసను చూసి కేసీఆర్ ఎంతగానో బాధపడ్డారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దే సంకల్పంతో కేసీఆర్ కాళేశ్వరం బృహత్తర ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు మొదటినుంచీ కడుపుమంటతో ఈర్ష్య పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రైతులు, పేదలు బాగుపడటం ఆ పార్టీకి ఇష్టముండదని దుయ్యబట్టారు. ప్రజలు ఎప్పటికీ పేదరికంలో ఉంటేనే తమకు పదవులు వస్తాయనే భావనతో కాంగ్రెస్ నాయకులు ఉంటారని విమర్శించారు. ని బీడు భూములకు గోదావరి జలాలతో తడిపే లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరంపై కాంగ్రెస్ నేతలు మొదటినుంచీ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బరాజ్‌కు పగుళ్లు రావడం, వెనువెంటనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్‌డీఎస్‌ఏ రంగంలోకి దిగడం, పడవలో చేరుకొని ఫొటోలు తీయడం, వీటిని అడ్డంపెట్టుకొని కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఆ కుట్రల కొనసాగింపులో భాగంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసిందని చెప్పారు. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్ని పణంగా పెట్టిన కేసీఆర్‌పై కుట్రతోనే నోటీసులు జారీ చేశారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి ఆమరణ దీక్షకు దిగిన మహానేత గౌరవాన్ని తగ్గించేందుకే కుట్ర కోణం లోనే ఈ కమిషన్‌ను ఏర్పాటుచేసిందని ఆరోపించారు. రాజకీయ కక్షతో వేసిన ఇలాంటి కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్నే గెలిపిస్తాయనే విశ్వాసం వ్యక్తంచేశారు.

# రోగులకు వైద్యులు చికిత్స చేస్తారు  మేం ఉగ్రవాదానికి చేస్తున్నాం

"పాకిస్థాన్ ఓటమిని అంగీకరించలేదు. భారత గడ్డపై ప్రతీకార దాడులకు ప్రయత్నించింది. పౌరులను, ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు, గురుద్వారాలు, చర్చిలను లక్ష్యంగా చేసుకుంది. కానీ మన దళాలు తగిన సమాధానం ఇచ్చాయి. దాడుల సమయంలో భారత్ ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టింది. పౌర ప్రాంతాలకు ఎటువంటి హాని జరగకుండా చూసుకోవడానికి జాగ్రత్తలు తీసుకుంది. నేరస్థులను శిక్షించేటప్పుడు, అమాయకుల ప్రాణాలకు ఎటువంటి హాని జరగకుండా మన సైనికులు చూసుకున్నారు" అని రాజ్‌నాథ్ తెలిపారు.గత నెలలో ఈ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అంగీకరించినప్పుడు, ఇటీవల నెలకొన్న ఉద్రిక్తతల పరిస్థితి కారణంగా తాను హాజరు కాగలనా లేదా అని అనుకున్నట్లు రాజ్‌నాథ్ తెలిపారు. కానీ ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా ముగిసిన తర్వాత సాయుధ దళాలకు, ప్రజల స్ఫూర్తికి కృతజ్ఞతలు తెలియజేయడానికి వచ్చానని తెలిపారు. "మీరు (వైద్యులు) రోగులకు చికిత్స చేస్తారు, కానీ మేం రక్షణ మంత్రిత్వ శాఖలో ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, ఉగ్రవాదం అనే వ్యాధికి నిర్మూలన చేస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ విజయం ఆ సంకల్పానికి నిదర్శనం" అని ఆయన అన్నారు."భారతదేశంలో 10 కోట్లకు పైగా ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారు. 14 కోట్ల మంది ప్రజలు మధుమేహం అంచున ఉన్నారు. మన జీవనశైలిని నియంత్రించుకోవాల్సిన అవసరాన్ని మనం అర్థం చేసుకోవాలి. సమతుల్య జీవనశైలిని అవలంబించడం ద్వారా మనం పోరాడగల అనేక వ్యాధులు ఉన్నాయి. వైద్యులు ఆ పని చేయగలరు" అని రాజ్‌నాథ్ తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ మంచి జీవనశైలిని అవలంబించాలని చెప్పారు.ఆయుష్మాన్ పథకంతో 80 కోట్లకు మందికి పైగా ప్రయోజనం పొందారని రాజ్‌నాథ్ తెలిపారు. "ఆ పథకం కారణంగా ప్రజలు తమ జేబుల్లో నుంచి చికిత్స కోసం చేసే పెట్టే ఖర్చు నేడు 62 శాతం నుంచి 38 శాతానికి తగ్గింది. 2014కి ముందు, దేశంలో కేవలం 387 వైద్య కళాశాలలు ఉండేవి, 2024 నాటికి అవి 780కి పెరిగాయి. రాష్ట్రంలో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అద్భుతమైన కృషి చేసింది" అంటూ రాజ్‌నాథ్ ప్రశంసించారు.

## పర్యాటక ఆదాయంపై ఫోకస్

అధికారులు కొన్ని లీజులను రద్దు చేశారు.తాజాగా హుస్సేన్‌సాగర్ చుట్టూ 20 వరకు ఉన్నటువంటి వాణిజ్య కూడళ్లను గుర్తించి వాటిని తిరిగి అద్దెకు ఇచ్చేందుకు హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. త్వరలో వీటికి టెండర్లను పిలిచేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ పార్కింగ్, ఐమాక్స్, లుంబినీ పార్కు రెస్టారెంట్, సంజీవయ్య పార్కు క్లాక్ రూంల వద్ద వాణిజ్య కార్యకలాపాలకు సంబంధించి అద్దెలకు ఇచ్చేందుకు టెండర్లు పిలవాలని నిర్ణయించారు.ఎగవేతదారులపై చర్యలేవీ : గతంలో పేరుకుపోయిన అద్దెల (రెంట్) వసూళ్లపై హెచ్ఎండీఏ తగినంత శ్రద్ధ చూపటం లేదు. గతంలో హెచ్ఎండీఏ నుంచి వాణిజ్య ప్రదేశాలను అద్దెలకు తీసుకొని రెంట్‌లు చెల్లించకుండా రూ.కోట్లు ఎగవేసిన వారిపై చట్టపరమైన చర్యలు లేకపోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ, పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి రాలేదు. దీంతో తమకేమీ కాదనే ధీమాతో ఎగవేతదారులు తిరిగి మరో రూపంలో హెచ్ఎండీఏ టెండర్లను దక్కించుకునేందుకు సమయాత్తమవుతున్నట్లు తెలుస్తోంది. లుంబినీ పార్కులో గతంలో రెస్టారెంట్ నిర్వహించి, రూ.1.5 కోట్లకు బకాయి పెట్టి బోర్డు తిప్పేశారు. ఐమాక్స్ వద్ద హెచ్ఎండీఏ పార్కింగ్ పెండింగ్ బకాయిలు కూడా రూ.45 లక్షలకు చేరడంతో నిర్వాహకులు తప్పుకున్నారు. డిపాజిట్లకు మించి బకాయిలు పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి.

## చట్టం ముందు అందరూ సమానమే

పెద్దపల్లి, మే 20: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటున్నానన్నారు. అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. తప్పు చేయక పోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్ పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఏ మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## పత్తి విత్తనాలు సగం కూడా లేవా..

హైదరాబాద్, మే 20 : ఒకవైపు సీజన్ దగ్గర పడుతున్నా రాష్ట్ర అవసరాలకు కావాల్సిన పత్తి విత్తనాల్లో సగం కూడా అందుబాటులో లేకపోవడంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి తుమ్మల మంగళవారం సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 40లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయని, 15 రోజుల్లో మరో రెండు కోట్ల ప్యాకెట్ల విత్తనాలను అందుబాటులోకి తీసుకొస్తామని వ్యవసాయశాఖ అధికారులు మంత్రికి వివరించారు. అధికారుల వివరణపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. ఒకవైపు సీజన్ దగ్గరపడుతుంటే ఇంకా సగం విత్తనాలు కూడా అందుబాటులో ఉంచకపోవడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నాబర్డ్, ఆర్ఐడీఎఫ్ నిధులను ఉపయోగించి మారెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో గోదాములు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేపట్టాలని సూచించారు. మారెట్ యార్డుల పునర్విభజనకు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని మారెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సరిపడ పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నెలాఖరు వరకు 2 లక్షల మట్టి నమూనాల సేకరణ పూర్తి చేసి, వాటి రిపోర్టులను రెండు నెలల్లోపు రైతులకు అందజేయాలని ఆదేశించారు. మార్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఎన్నడూ లేనివిధంగా ఇప్పటికే లక్ష టన్నుల జొన్నలను సేకరించామని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వాటిల్లినా సరే రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు కట్టుబడి ఉన్నట్టు మంత్రి తెలిపారు.

## నిత్యపెళ్లికూతరు జంప్..

జైపూర్: అనురాధా పాశ్వాన్ వయసు 32 ఏళ్లు. 25 మందిని పెళ్లి చేసుకుని.. వాళ్లను మోసం చేసిందామె. వారి ఇండ్ల నుంచి బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లింది. అనురాధా పాశ్వాన్‌ను లూటింగ్ బ్రైడ్ అని.. లుటేరి దుల్హన్ అని పిలుస్తున్నారు. వధువు పాత్రలో ఘరానా మోసాలకు పాల్పడుతున్న అనరాధను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే. పెళ్లి కోసం ఎదురుచూస్తున్న వ్యక్తుల వద్దకు ఆమె ఫోటోలను, ప్రొఫైల్‌ను గ్యాంగ్‌లోని సభ్యులే తీసుకెళ్లేవారు. పెళ్లిల బ్రోకర్ కూడా ఆమె గ్యాంగ్‌లో సభ్యుడై ఉంటారు. పెళ్లి కుదురుస్తామని చెప్పి ఆ బ్రోకర్ పాత్ర పోషించిన వ్యక్తి కూడా 2 లక్షలు తీసుకుంటాడు.ఒకవేళ అంతా ఓకే అయితే పెళ్లి ఫిక్స్ చేస్తారు. పెళ్లి ఒప్పందం కుదిరాకా.. గుడిలోనే, ఇంట్లోనో పెళ్లి నిర్వహిస్తారు. సంప్రదాయ, ఆచారాల ప్రకారమే ఆ వేడుక జరుగుతుంది. ఇక ఆ తర్వాతే అసలు గేమ్ మొదలవుతుంది. వరుడితో, అతని ఇంటివాళ్లతో చాలా హుందాగా ప్రవర్తిస్తుందామె. నమ్మకాన్ని గెలుచుకుంటుంది. కుటుంబంలోని ప్రతి వ్యక్తితో ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పర్చుకుంటుంది. కొన్ని రోజుల్లోనే తన నిగూఢ ప్లాన్‌ను అమలు చేస్తుంది. ఇంట్లో వాళ్లకు ఆహారంలో మత్తు ఇచ్చి.. బంగారం, నగదుతో పరారీ అవుతుంది. ఇంట్లో విలువైన వస్తువులు ఉన్నా పట్టుకెళ్తుంది.కిలాడీ అనురాధ జిత్తులకు బాధితుడైన విష్ణు శర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ కూపీ లాగారు. సవాయి మాదోపూర్‌కు చెందిన విష్ణుశర్మ హిందూ సంప్రదాయ పద్ధతుల్లో పాశ్వాన్‌ను పెళ్లి చేసుకున్నాడు. బ్రోకర్ పప్పూ మీనా ద్వారా పెళ్లి కుదిరింది. పప్పూ మీనాకు విష్ణు 2 లక్షలు ఇచ్చాడు. పెళ్లి అయిన రెండు వారాల్లోనే ఇంట్లో ఉన్న 1.25 లక్షల విలువైన జ్వులరీ, 30 వేల నగదు, 30వేల ఖరీదైన ఫోన్‌ను పాశ్వాన్ ఎత్తుకెళ్లింది. లోన్ తీసుకుని పెళ్లి చేసుకున్నానని, కానీ పాశ్వాన్ అలా మోసం చేస్తుందని అనుకోలేదన్నాడు. అనురాధ పరారీ అయిన రోజు తాను ఇంటికి వచ్చి భోజనం చేశానని, ఆ తర్వాత గాఢ నిద్రలోకి వెళ్లిపోయినట్లు చెప్పాడు. విష్ణు శర్మ, అతని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.విష్ణు ఇచ్చిన సమాచారం ఆధారంగా సవాయి మాదోపూర్ పోలీసులు ట్రాప్ ప్లాన్ చేశారు. పెళ్లి కొడుకు పాత్రలో ఓ కానిస్టేబుల్ నటించాడు. బ్రోకర్ ద్వారా పాశ్వాన్‌ను పెళ్లికి ఒప్పించి, ఆమెను పట్టుకున్నారు.

# రష్యా, ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణపై తక్షణమే చర్చలు

న్యూయార్క్: రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడేళ్ల నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ రెండు దేశాలు కాల్పుల విమరణ అంశంపై తక్షణమే చర్చలు చేపట్టనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో రెండు గంటల పాటు ఫోన్‌లో చర్చలు జరిపిన తర్వాత ట్రంప్ ఈ విషయాన్ని చెప్పారు. పుతిన్‌తో ఫోన్ చర్చలు సజావుగా సాగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే శాంతి కోసం రెండు దేశాల మధ్య చర్చలు అవసరమన్నారు. ట్రంప్ ఆశాజనక స్టేట్మెంట్ ఇచ్చినా.. కాల్పుల విరమణ లేదా శాంతి ఒప్పందం కుదిరేలా ఉన్నట్లు కనిపించడంలేదన్న అభిప్రాయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఉన్నారు. శాంతి ఒప్పందంపై కుదిరే అంశం గురించి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ పేర్కొన్నారు. జెలెన్స్కీ కూడా దీనిపై స్పందిస్తూ.. ఆ చర్చలకు అమెరికా దూరం కావొద్దు అని కోరుకున్నారు.శాంతి ఒప్పందంపై మెమోరండం కుదుర్చుకునేందుకు కీవ్‌తో కలిసి పనిచేయనున్నట్లు రష్యా అధ్యక్షుడు పేర్కొన్నారు. ట్రంప్‌తో ఫోన్ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇద్దరి మధ్య చర్చలు ఫలప్రదమైనట్లు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో ఏర్పడిన యుద్ధానికి గల కారణాలను విశ్లేషిస్తూ వాటికి పరిష్కారాన్ని ఆశిస్తూ మెమోరాండంను తయారు చేయనున్నట్లు పుతిన్ తెలిపారు. కాల్పుల విమరణ అంశాన్ని కూడా ప్రస్తావించనున్నట్లు చెప్పారు.

# కె ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం








**-కస్తాల శ్రావణ్ కుమార్ కే ఎస్ ఆర్] ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు**

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని శాంతి స్థూపం వద్ద కస్తాల శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ ప్రారంబించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ కస్తాల శ్రావణ్ జ్ఞాపకార్థం దిల్ యువసేన చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల హుజూర్ నగర్ పట్టణంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా శాంతి స్థూపం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహం తీర్చడం ఎంతో పుణ్య కార్యమని ఇంత మంచి ఆలోచన చేసిన కేఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుక్కడపు మహేష్ గౌడ్, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్, ఐఎన్టిసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి,ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు, మూడో వార్డ్ ఇంచార్జి గంజి శివ, షేక్ అలీ, కందుకూరి రాము, గోపాల్ దాస్ కిరణ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆవుల హరికృష్ణ, గోపి మరియు దిల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు

# నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 20:స్థానిక సత్తుపల్లి పట్టణం లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జే.వి.ఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సింగరేణి ఉద్యోగుల నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్కులర్ను వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ డిమాండ్ చేశారు.సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా , కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని వినపత్రం సమర్పించారు అని తెలియజేశారు.సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల ఉత్తర్వులు పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని ఇలాంటి ఉత్తర్వులపై ఉద్యోగులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారన్నారు.సింగరేణిలో ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవా అవసరమన్న నిబంధన , ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వడం , మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నిబంధనలు ఇతర అంశాలపై కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తున్నాను తెలియజేశారు.136 సంవత్సరాల చరిత్రగా ఉన్నటువంటి సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగుల బదిలీలపై ఇటీవల విడుదల చేసిన సర్కులర్ లో నిబంధనలు కఠినంగా ఉన్నాయన్నారు.ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం , సంస్థ అభ్యున్నతి కోసం , సంస్థను లాభాల బాట దిశలో నడిపించే కార్మిక వర్గం కోసం ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఉద్యోగుల బదిలీలపై ఇటీవల వచ్చినటువంటి సర్కులర్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు , బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ.వి.రెడ్డి , నాయకులు మురళి , తిరుమల రావు , సందీప్ , దాసరి శ్రీనివాస్ , రషీద్ , కిషన్ రావు , కొమరయ్య మురళి ,బాలకృష్ణ , మురళి , కిషన్ రావు , పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్ , శ్రీధర్ , రమేష్ , చెరుకు రాజు , నరేందర్ , గాలి వెంకటేశ్వర్లు , మోసిన్ , చాంద్ , కాజా , కొమురయ్య , సదానందం , హరికుమార్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# పోలీసులకు పట్టుబడిన 856 కిలోల గంజాయి దగ్ధం



మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19 కేసుల్లో పోలీసులకు పట్టు బడిన సుమారు 4 కోట్ల 28 లక్షల 27 వేల రూపాయల విలువ గల 846 కిలోల 550 గ్రాముల గంజాయిని అమ్మవారి పేట లోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ లో డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తో పాటు అడిషనల్ డీసీపీ రవి, ఏసీపీ డేవిడ్ రాజు సమక్షంలో గంజాయిని దగ్ధం చేశారు.

# గంజాయి డ్రగ్స్ అమ్మే వారిపై కఠిన చర్యలు



మనప్రజాప్రతినిధి//చేర్యాల:–చేర్యాల ప్రొబిషన్ సీఐ పి. నరసింహులు. చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రొబిషన్ ఆఫీసులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ పీ. నరసింహులు. సిఐ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా నుండి సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రొబిషన్ సీఐగా బాధ్యతలు స్వీకరించానని చేర్యాల మండల కేంద్రంలో గంజాయి డ్రగ్స్ అమ్మిన కొన్న కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు, మీడియా వారు, కూడా తమకు సహకరించాలని కోరారు, యువకులు మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు బానిసలు కావద్దని ఎవరైనా గ్రామాలలో కానీ పట్టణంలో కానీ గంజాయి, డ్రగ్స్, అమ్మినట్లు, మీకు తెలిస్తే మాకు వెంటనే సమాచారం అందించాలని కోరారు, మండలంలోని ఏ గ్రామంలోనైనా గుడుంబా, నాటు సారా,తయారుచేసిన మాకు సమాచారం అందించాలని అలా అందించిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని అన్నారు, నాటు సారా, మత్తు పదార్థాలు, తయారు చేసే వారిపై అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

# అకస్మిక తనిఖీ వరంగల్ డీ.ఎం.అండ్.హెచ్ ఓ



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :వరంగల్ ఎం.జీ.ఎం. హాస్పిటల్ ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ.యూనిట్) ను అకస్మిక తనిఖీ చేసిన వరంగల్ డీ. ఎం.అండ్.హెచ్.ఓ. డాక్టర్.బీ. సాంబశివరావు. పీ.పీ యూనిట్ వెల్ బేబీ లో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టంను పరిశీలించి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎం.అండ్.హెచ్.ఓ. సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా పట్టణంలో పర్యటించినప్పుడు పరిసర ప్రాంతాలను పరిశీలించాలని, వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలి, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. మోహన్ సింగ్ , ఎం.జీ.ఎం. పీ.పీ. యూనిట్ వైద్యాధికారి డాక్టర్. ఏం.యశస్విని, హెచ్. ఈ.ఓ.విద్యాసాగర్, సూపర్వైజర్ నర్మద, ఈవిన్ మేనేజర్ రవీందర్, నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 20:నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జేవీసీ పిలుపుమేరకు సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ రింగ్ సెంటర్ లో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ ఏఐటియు సి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరు రామకృష్ణ సిఐటియు జిల్లా నాయకులు కొలిగిపోగు సర్వేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్స్ ను అమలు చేయడంలో తీవ్రంగా చురుగ్గా వ్యవహరిస్తూ శ్రామిక ప్రజలపై బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కేంద్ర కార్మిక సంఘాలు సమాఖ్యలు పని గంటలు కనీస వేతనాలు సామాజిక భద్రత పని పరిస్థితులకు సంబంధించిన కార్మికుల అన్ని ప్రాథమిక హక్కులకు తీవ్రమైన సవాలుగా పరిగణిస్తున్నాయని, యూనియన్ గుర్తింపు సామూహిక బేర సారాలు ఆందోళనలు పోరాటాలు మరియు సమ్మె హక్కులతో సహా నిరసన చేసే ఏ విధమైన సామాజిక అభిప్రాయ వ్యక్తీకరణలకు సంబంధించిన అన్ని హక్కులను లాక్కోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని వారు అన్నారు. దేశంలో అసమానతలు పెరుగుతున్నాయని ఐదు శాతం జనాభా కలిగిన కార్పొరేట్ పెట్టుబడిదారులు బడా వ్యాపారస్తుల సంపద 70 శాతం పెరుగగా మరో ప్రక్క పేద మధ్యతరగతి కార్మిక వర్గం నుండి వచ్చిన 50 శాతం మందికి సంపదలో కేవలం మూడు శాతం మాత్రమే ఉంటే కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అసమానతలను పెంచి పోషిస్తుందని, పేదలను మరింత పేదలుగా ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే కుట్రలో భాగంగానే అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి ప్రస్తుత పాలనలో 10 ఏళ్లకు పైగా పేదరికం 17% పెరిగిందని ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నిర్వహించిన సర్వేలో అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2018లో 90% కుటుంబాలు కనీస ప్రమాణాల కంటే కడుపేదలుగా జీవిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి బ్యాంకులు రైల్వే స్టేషన్ విమానాశ్రయాలను ఇప్పటికే ప్రైవేటీకరణ చేసి దేశ సంపద మొత్తం కార్పొరేట్ చేతుల్లో పెడుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో టి యు సి ఐనాయకులు రవి కృష్ణ వెంకటేష్ బాజీ వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులుయోబు ఏఐటీయుసి నాయకులు శ్రీను రాంబాబు పుల్లయ్య వెంకటేశ్వరరావు సిఐటియు నాయకులు పాల్గొన్నారు

# రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలి




మనప్రజాప్రతినిధి //హుజూర్ నగర్:బిసిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్ ,రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గన్న చంద్రశేఖర్ కోరారు. హుజూర్ నగర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎరువులు ఇతర అవసరాలు తీర్చాలని కోరారు. రైతులకు ఉపయోగపడే రైతు భరోసానిధులను వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన కోరారు. రైతుబంధు నిధులు రైతుల ప్రాథమిక అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అనేక ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని గన్నా చంద్రశేఖర్ కోరారు.రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గాంధీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం నూతన ఎస్ఐగా సందీప్ రెడ్డి బాధ్యతలు



మన ప్రజాప్రతినిధి(హుజూర్ నగర్) :సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల నూతన ఎస్ఐగా సందీప్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నల్గొండ 1వ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. బదిలీలలో భాగంగా చింతలపాలెం ఎస్ఐగా విధులలో చేరారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గ : చేర్యాల మండల నూతన ఎమ్మార్వో దిలీప్ నాయక్ చేర్యాల మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ నాయక్ ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఇరవై నాలుగు, గంటలు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన నన్ను నేరుగా కలవవచ్చని లేదా నా నెంబర్ కు ఫోన్ చేస్తే తక్షణమే స్పందించి వారికి న్యాయం జరిగేలా చేస్తానని అన్నారు అలాగే మండల కేంద్రంలో ఉన్న ఇరవై వరి ధాన్యం కొనుగోలు కేంద్రల లో ఏనభై శాతం వద్ద కొనుగోలు పూర్తయిందని మిగతా ఇరవై శాతం వద్ద కొనుగోలు పూర్తి చేస్తామని అన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపై సమీక్ష




మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు పాల్గొని జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయు స్కానింగ్ సెంటర్ల పై దృష్టి సారించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఉన్న కళాజత బృందాలచే అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో కొన్ని మండలాల లో లింగ నిర్ధారణ చేయడం వలన బాలికల నిష్పత్తి చాలా వ్యత్యాసముగా ఉంటుందని, ఇట్టి వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. పిసిపి ఎన్డిటి ఆక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకించి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పక్షుల నిర్వహణ సెంటర్ల పై అనుమానం ఉన్న ప్రతి సెంటర్ పై పర్యవేక్షణ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయు వారి పైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపినారు. ఈ సందర్భంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరము పర్యవేక్షణలో ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగాఉన్నామని తెలిపినారు. మండల పరశురాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయకుండా ఉండాలంటే ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి




మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశం వివిధ బ్యాంకులు జిల్లాకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా లోని వివిధ బ్యాంకుల అధికారులు, వివిధ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లక్ష్యం రూ.7413 కోట్లు కాగా ఇందులో రూ. 6214 కోట్లు బ్యాంకుల వారీగా వితరణ జరగగా ఇప్పటి వరకు చేరుకున్న ఆర్థిక లక్ష్యాలు, వ్యవసాయ, వ్యవసాయేతర, పరిశ్రమలు, ఆర్ సెటి, పీఎంఈజీపీ, ఆర్థిక అక్షరాస్యత, డీఆర్డీఏ, మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ, బ్యాంకుల వారీగా అందించిన రుణాలు, ఆర్థిక చేరిక లక్ష్యాల ప్రణాళిక, తదితర అంశాలపై బ్యాంకర్లతో సమీక్షించారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా సంప్రదింపుల కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దామెర మండలానికి సంబంధించి బ్యాంకును ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. వార్షిక ఋణ ప్రణాళిక ఆధారంగా బ్యాంకులు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు పురోభివృద్ధి సాధించడానికి బ్యాంకు లింకేజీ రుణాలను అందించాలన్నారు. జిల్లా ఇన్చార్జి ఆదనపు కలెక్టర్ మేన శ్రీను మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకులు లింకేజీ రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, నాభార్డ్ ఏజీఎం చైతన్య రవికుమార్, ఆర్.బి.ఐ.తానియా, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఇతర అధికారులతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సప్లిమెంటరీ పరీక్షకు విద్యార్థులకు సౌకర్యాలు



మనప్రజాప్రతినిది//చేగుంట: ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా మంగళవారం నాడు మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఐఈఓ మాధవి ఆధ్వర్యంలో జిల్లాలోని కళాశాల ప్రిన్సిపల్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరాల్సిందిగా, పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు నీటి వసతి కల్పించడం , విద్యార్థులు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు కానీ , స్మార్ట్ గడియారాలు పరీక్ష కేంద్రాలకు తీసుకురావద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమై భద్రత ఏర్పాటు ఉంటుందని అన్నారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అందరూ ప్రభుత్వ కళాశాలలో చేర విధంగా ప్రోత్సహించాలని జిల్లా లలో ఉన్న వివిధ కళాశాల ప్రిన్సిపాల్ లకు సూచించారు.

# సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 20:సిపిఐ (ఎం ) రాష్ట్ర నాయకులుపి,సోమయ్య పీడిత ప్రజల కోసం పోరాడిన ఆదర్శ నేత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలు నిర్మించాలని సిపిఐ (ఎం )సీనియర్ రాష్ట్ర నాయకులు పి, సోమయ్య అన్నారు . సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సిద్ధారం గ్రామంలో సభ ఘనంగా నిర్వహించారు, ముందుగా అమరవీరుల స్థూపం నుండి సభా ప్రాంగణం వరకు సుందరయ్య చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు, సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సోమయ్య మాట్లాడుతూ సమాజ గమనాన్ని నిరంతరం అధ్యయనం చేసి ప్రజలలో పోరాటపటిమను పెంచిన అధ్యయన శీలి కామ్రేడ్ సుందరయ్య అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో క్రియాశీలిక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణి చేసిన యోధుడు సుందరయ్య అని గుర్తు చేశారు.వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ సుందరయ్య ఉన్నత కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సుందరయ్య అన్నారు. సుందరయ్య చనిపోయి 40 సంవత్సరాలైన నేటికీ ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని సుందరయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకోని కుల, మత రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వేపులపాటి కుమారస్వామి, అయినంపూడి సనందనరావు, యలగం కృష్ణ, యలగం రాములు, కువ్వారపు లక్ష్మణ్ రావు, బండి వేలాద్రి, పోలా సి భాగ్యమ్మ,బెజవాడ లక్ష్మి నారాయణ, తోటకూర వెంకట్రావు, రాయిని ఆదినారాయణ, రత్తయ్య, రేసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ఉపాధి హామీ సామాజిక తనిఖీ



మనప్రజాప్రతినిధి//చేగుంట:నర్సింగ్ మండలం కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 4 వ విడత సామాజిక తనిఖీ ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించరు ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ రావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. మండల ప్రత్యేక అధికారి దామోదర్, డీపీఓ శ్రీహరి గౌడ్, జేక్యూసీఓ అరుణ, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి, ఎస్.ఆర్.పీ తిరుపతి తనిఖీ లో పాల్గొన్నారు. తనిఖీ అనంతరం డీఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 9 గ్రామ పంచాయితీలకు సంబంధించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి లెక్కలు చూసామని, సంవత్సర కాలానికి 3,75,47,382 రూ పనులు జరిగాయని అందులో కూలీలకు 3,37,19657, రూ కూలీలకు,పొగా 4,25,728,రూ పనులకు సంబంధించిన వస్తువులకు ఖర్చు అయ్యిందని అన్నారు. తనిఖీ లో పలు విషయాలు దృష్టికి వచ్చాయని, ముఖ్యంగా కొన్ని చోట్ల జాబ్ కార్డులు డబల్ వచ్చాయని వాటిని వెంటనే తీసివేయాలని సూచించారు. ఒకరి కార్డు పై వేరొకరు పనులు చేస్తున్నారని, అలా జరగకుండా చూడాలని, బినామీల ను అరికట్టాలని అన్నారు. మరియు ఎంపిడిఓ, పంచాయితీ కార్యదర్శులు, ఎఫ్ఏ, టీఏ లు పని ప్రదేశాలను వారంలో కనీసం 3-4 సార్లు సందర్శించాలని, మస్టర్ రిజిష్టర్ లో సంతకాలు పరీక్షించాలని, మస్టర్ లో దిద్దుబాట్లు ఉండకుండా తగు జాగ్రత్త పడాలని సూచించారు. ఉపాధి పనులు నిర్వహించే భాధ్యత గ్రామ పంచాయితీల దేనని, జీఓ 15 లో అందరి భాద్యతలు వివరంగా ఉన్నాయని, దాని పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అందరు 7 రకాల ఫైళ్లు సక్రమంగా నిర్వహించాలని, మండలంలో దాదాపు 80 శాతం చెట్ల పరిరక్షణ జరిగిందని, రాబోయేది వర్షా కాలం కాబట్టి ఎండిన చెట్ల వద్ద కొత్త చెట్లను నాటి 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ రోజువారీ కూలీ 307 రూ ఉందని, మన జిల్లా లో సగటున 235 రూపాయి లే వస్తుందని, చేస్తున్న పనులను నిర్దేశించిన కొలతల ప్రకారం లోతు , ఎత్తు, పొడువు సరిగ్గా చేస్తే కూలీ పెరుగుతుందని, కూలి కనీసం 300 రూ రాబట్టుకోవాలని అన్నారు. పని ప్రదేశాల్లో నీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అమర్చే భాధ్యత గ్రామ పంచాయితీల దేనని, తప్పకుండా సమకూర్చాలని ఆజ్ఞాపించారు. కొన్ని తప్పిదాల వల్ల 21,913 రూ రికవరీ, 20 వేలు జరిమానా విధించడం జరిగిందని, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. మరో విడత సామాజిక తనిఖీ వరకు తప్పులను సరిదిద్దు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామ పంచాయితీ ల కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లు హాజరయ్యారు.

# ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవం



మనప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్ :డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్‌వర్క్స్-సిఎస్ఎన్), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ "సెమినార్ హాల్‌లో "ఫుల్ స్టాక్ వెబ్ అప్లికేషన్స్" పై ఆరు వారాల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది అనిప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్ ఐకాన్ టెక్నాలజీస్ ఇంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ జరాటి మాట్లాడుతూ బహుళ జాతి సంస్థలలో సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి సంబంధించిన తాజా పరిణామాల గురించి జ్ఞానం మరియు నైపుణ్యాన్ని పెంపొందించే అవసరాన్ని పరిష్కరించడానికి ఇంటర్న్‌షిప్ కార్యక్రమం అంకితం చేయబడిందని పేర్కొన్నారు. ఇది బహుళ జాతి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను పొందేందుకు సహాయపడుతుంది.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావు మరియు కిట్స్ వరంగల్ కోశాధికారి పి.నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజక వర్గ ఫార్మర్ ఎమ్మెల్యే మరియు కిట్స్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్ కిట్స్ వరంగల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అధ్యాపక బృందం ను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. సాఫ్ట్‌వేర్ తార్కికం మరియు కంప్యూటర్ టెక్నాలజీలకు సంబంధించి నైపుణ్యాలను సులభతరం చేయడానికి అవసరమైన సాధనాలు మరియు సాంకేతికలతో పాల్గొనే వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. విద్యార్థి సమాజంలో జ్ఞానం మరియు నైపుణ్యాలను సమీకరించడానికి ఇది ఉపయోగకరమైన సాంకేతిక వేదిక అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్లు, డీన్ అకడరిక్ అఫైర్స్ ప్రో కె వేణుమాధవ్, డిపార్ట్ మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. నిరంజన్, వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ కో..ఆర్డినేటర్లు డాక్టర్ యన్ సి సంతోష్ కుమార్, డా రఘు రాము, డా. రాజు, రాజేష్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పి.ఆర్.ఓ డా. డి.ప్రభాకర చారి,100 మంది విద్యార్థి, విద్యార్థినులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సిఐ వెంకటరత్నం సస్పెండ్



మనప్రజాప్రతినిధి//ఉమ్మడివరంగల్:వరంగల్ నగరంలోని మిల్స్ కాలని సిఐ జె. వెంకటరత్నం ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓ భూ..వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా, తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించినందుకు, అలాగే మరో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసినట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో మిల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లకోసం ఎంపీడీఓ ఎంక్వరీ



అక్బర్ పేట్ భూంపల్లి//మన ప్రజాప్రతినిధి: అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు గ్రామంలో పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేసిన ఇండ్లను ఎంపీడీఓ ఎంక్వరీ చేయడం జరిగింది. 1) గుజ్జుల నాగ లక్ష్మి అంజయ్య (2)గుడ్ల శివ ఉపేంద్ర ప్రవీణ్ (3) మారికింది పోచవ్వ మల్లయ్య (4)కాపర్ల బాలవ్వ చంద్రయ్య (5)గోరెమిండ్ల సుమలత రమేష్ (6)గుడ్లశివ స్వామి బాలనర్సయ్య (7)జిలాగనూరు లక్ష్మి మల్లికార్జున్ (8)కానికి శ్యామల మహేష్ (9)బండారి భవాని కనకయ్య. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు వీరిని ఎంపిక చేసి నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయదాలాచారు గ్రామ కమిటీ సభ్యులు అన్నారు.గ్రామప్రజలు నర్సింహా మాట్లాడుతూ ఇండ్లు, సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పైరవీకార్లకు తప్ప నిజమైన అర్హులకు అందడం లేదని గ్రామంలోని విచారణ చేస్తే తెలుస్తుంది అన్నారు. అక్బర్ పేట భూంపల్లి ఎం పి డి ఒ జయపాల్ రెడ్డి వచ్చి ఆల్మస్ పూర్ గ్రామాని ఇంక్వారీ చేయడం జరిగింది. గ్రామం లోని చిక్కుడు అంజయ్య మాట్లాడుచు గ్రామపంచాయతీ హాల్స్ కిటికీలు ధర్వజలు గ్రామపంచాయతీ కి ఉండాలిసిన వాణ్ణి మరియు మిగిలిన పని పూర్తిచేయాలి. అని సీనియర్ బీజేపీ నాయకులు అశోక్ రాజు బి ఆర్ ఎస్ నాయకులు చిన్న నర్సింహారెడ్డి, ఎం మల్లేశం మాట్లాడారు అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు రాయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటు అన్నారు.ఈ ఇంక్వారీ లోకాంగ్రెస్ కమిటీ సభ్యులు నాగురం కిషన్, బండారి కనకయ్య, మండల వనిత, గ్రామ కార్యదర్శి కీర్తన. గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికై కృషి చేయాలి



మన ప్రజా ప్రతి నిధి//ఝరాసంగం :ఝరాసంగం మండలం లోని కుప్పానగర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి(ఎం ఈ ఓ) మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు అందరూ విధిగా పాల్గొనాలని, శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకుని విద్యార్థుల అభివృద్ధికై కృషి చేయాలని అన్నారు. పూర్తి శిక్షణలో ఎఫ్ ఎల్ ఎన్ (ఎఫ్ ఎల్ ఎన్) లోని అన్ని అంశాలు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. శిక్షణ ఇచ్చే రిసోర్స్ పర్సన్స్ సురేష్, బాల్ శెట్టి, శ్రీనివాస్, ఇలియాస్, శివచందర్, నాగమణి, నిర్మల,ఎం ఆర్ సీ సిబ్బంది శివ మరియు షఫియుద్దీన్, రాజు, సీ ఆర్ పీ (సి ఆర్ ఎఫ్) మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రజల అభివృద్దే
## జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే చర్ల మండలం చెన్నాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్లి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన చెన్నాపురంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ పాల్గొన్నారు. మావోయిస్ట ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ



చేశారు. అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారధ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని 90 కుటుంబాలలో నివసించే యువత,పిల్లలు మరియు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ,నర్సిరెడ్డి మరియు సిఆర్ పిఎఫ్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ప్రజాదర్బార్ కు వెళ్ళిన
## దివ్యాంగులు

మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జిల్లా:మంగళవారం వికలాంగుల నేస్తం ప్రతి నిధుల బృందంతో కలిసి సీఎం క్యాంప్ ఆఫీస్ వెళ్లడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డిని కలిసి గత నెల15న పాతబస్తీ శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయ పూజారిగా ఉన్న దివ్యాంగుడైన జితేందర్ శర్మను , ఉడత సంతోష్, గుప్తా జమాల్పూర్, నవీన్ కట్ల సందీప్, మరి కొంతమంది వ్యక్తులు కుర్చీ నుంచి కింద పడేసి గాయపరిచారు ఈ విషయంపై



దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కుషాయిగూడ ఏసీబీకి ఫోన్ చేసి దివ్యాంగుడిన జితేందర్ శర్మకు సమస్యను పరిష్కరించి రిపోర్ట్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శ మొనార్ దుర్గాప్రసాద్, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి నరసింహా గౌడ్, తెలంగాణ వికలాంగుల రాష్ట్ర సమితి గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి, ఉపాధ్యక్షుడు పూరి గళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి...

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో





అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్

రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడువు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల



తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్
## కమిటీ సమావేశం



మన ప్రజాప్రతినిధి / ఉమ్మడి వరంగల్ :జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, ఎస్సీ కార్పోరేషన్ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి మరియు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సభ్యులు, సంభందిత అధికారులు పాల్గొని జిల్లాలో జరుగుతున్నా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మరియు అత్యాచార కేసుల విషయంలో పరిహారం చెల్లింపు ఇతర సమస్యలపై సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పునరావృతమవుతున్న సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అట్టి విషయాలలో చొరవ తీసుకొని తగు న్యాయం చేయుటకు పోలీస్ శాఖ రెవెన్యూ, సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నష్ట పరిహారం విషయానికొస్తే ప్రభుత్వం నుంచి రావలసిన పెండింగ్ నిధుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని, నిధులు మంజూరు అయిన వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నష్ట పరిహారాన్ని చెల్లించ గలమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనంతరం రాజీవ్ యువ కిరణాలు అనే పథకంలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. మహంకాళి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మరియు హాస్టల్స్ మెరుగు పరిచే విధంగా పర్యవేక్షణ ఉండాలని, సివిల్స్ రైట్ డే రోజున అన్ని శాఖల మండల అధికారులు పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ లో రాజకీయం ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భూక్య హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూళ్ల లో నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించుట లో ప్రభుత్వ స్కూలు మెరుగు పడ్డాయని అందుకు జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలిపారు. నమిండ్ల చిన్న స్వామి మాట్లాడుతూ ఏనుమాము ల మార్కెట్ పరిధిలో మిర్చి యార్డ్ నుండి వెస్టజీ అంతయు కాల్చడం వలన చుట్టూ ఉన్న ప్రాంతాలు పొల్యూషన్ కి లోనై అనారోగ్య బారిన పడుతున్నారని అట్టి విషయంపై చొరవ తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, సంబంధిత జిల్లా అధికారులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.